విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

వంగవీటి 76వ జయంతి వేడుకలు

ఎంపీటీసీ ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన ప్రాణాలు అర్పిం చిన మహానుభావుడు, కుల మత బేధం లేని మహనీయు డు వంగవీటి మోహన్ రంగా అని పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి తెలిపారు. మంగళవారం వంగవీటి 76వ జయంతి వేడుకలను ఆకుపాటి మిత్రబందం ఆధ్వర్యంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న మహోన్నత వ్యక్తిని మారువేషంలో వచ్చిన దుండగులు హతమార్చడం దుర్మార్గం అని నివాళులర్పించారు.

సచివాలయం-1, 2 పరిధిలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో రత్నజ్యోతి మంగళవారం తెలిపారు. టంగుటూరు సచివాలయం-1, సచివాలయం-2 పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా అందివ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రత్నజ్యోతి తెలిపారు.

షబ్బీర్ వివాహ వేడుకల్లో గంగసాని, యాదాల

విశాలాంధ్ర-పామూరు : షేక్ ఆదంషా నజీర్ కుమా రుడు షేక్ షబ్బీర్ వివాహ రిసె ప్షన్ వేడుకలు సోమ వారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగింది. వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, వైసిపి సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ భాషా, మంచి కంటిమధు సూదన్ రావు, జిలాని, రామ సుబ్బారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-టంగుటూరు : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు 126వ జయంతి ముగింపు ఉత్స వాలు టంగుటూరు మండ లం అనంతవరం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా టంగుటూరు ఎంపీడీఓ రత్నజ్యోతి, డీటీ శ్రీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ రాజు, అనంతవరం సర్పంచ్ శ్రీనివాసరాజు, సొసైటీ డైరెక్టర్ నాగరాజు, గ్రామ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సుబ్బరాజు, ఎంపీటీసీ కొటేశ్వరరావు, మర్రి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్థులు భారీ స్థాయిలో పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు నోటు పుస్తకములు పలకలు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని శివరాంపురం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక జనరల్ పాఠశాలలో మంగళ వారం మండల విద్యాశాఖ అధికారులు జి సుబ్బయ్య, ఎల్ సుధాకర్ రావు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాస్ తదితరులు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన దర్శికి చెందిన వాసవి గోల్డ్ షాప్ అధినేత దేవతి రవికుమార్ తన తండ్రి దేవతి చెంచయ్య జ్ఞాపకార్థం 5000 రూపాయల సొంత నిధులతో పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర ఉపయోగకరమైన వస్తువులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఎంఈఓ లు జి సుబ్బయ్య, ఎల్ సుధాకర్ రావుల చేతుల మీదుగా విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు.

పెనుమాల గురవమ్మ మృతి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని జిల్లాల పాడు గ్రామానికి చెందిన పెనుమాల గురవమ్మ (100) వృద్ధాప్యంలో ఆమె స్వగ్రామంలోని నివా సం నందు మృతి చెందింది. ఆమె మనవడు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరంలో చిన్న వయసులోనే అనేక రకాలైన ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నప్పటికి మా అవ్వ గురవమ్మకి నేటికీ ఎటువంటి దీర్ఘకాలిక వ్యాధులు లేకుండా స్వర్గస్తుల కావడం సంతోషదాయకమని అన్నారు. ఆమె మృతికి కుటుంబీకులు పెద్ద మనవడు ఆదినారాయణ, చిన్న మనవడు ఉపాధ్యాయులు చిన్నమాల కొండయ్య, కుమారుడు గోపాల్, లక్ష్మీనారాయణ, ఎర్రగుంట్ల బ్రహ్మయ్య, మాచర్ల, తదితరులు నివాళులర్పించారు.

ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండ లంలోని వెలిగండ్ల ప్రాథమిక పాఠశాలలో నూతనంగా బాధ్య తలు చేపట్టి న ఉపాధ్యాయులు సర్పంచి అన్న తాతపూడి దయా కర్‌బాబు, ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణను సర్పంచ్ తాత పూడి సురేష్ బాబు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు టీ. ప్రసాదు, ఆశీర్వాదం, రంగారావు, నాను తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తయారు చేయడం పై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎలాంటి లోపాలు లేకుండా ఓటర్ల జాబితా తయారు చేయడంపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఇందులో భాగంగా డోర్ నెంబర్లు లేని ఇళ్లను వారం రోజుల్లోగా గుర్తించేలా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా స్థానిక సంస్థలకు సర్క్యులర్ జారీ చేయాలని తెలిపారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయా విషయాలపై మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. బి.ఎల్.ఓలకు ఇచ్చిన లక్ష్యాన్ని అందుకుంటున్నారో లేదో పర్యవేక్షించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి నోటు ఫైలు రూపొందిస్తే. సీ.ఈ.ఓ.ను కలిసి వివరిస్తానని తెలిపారు. డోర్ -టు-డోర్ సర్వే నిర్వహించడానికి ముందే మండల, డివిజన్ స్థాయిలో బి.ఎల్.ఓలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితా పరిశీలనా ప్రక్రియలో వాలంటీర్లను ఎట్టి పరిస్థితులలోనూ భాగస్వాములను చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో చేర్పులు / తొలగింపుల డేటాను ప్రతి వారం విశ్లేషించాలని జిల్లా స్థాయి ఎన్నికల విభాగ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాజకీయ పార్టీలతోనూ ఈ వారంలోనే సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని ఆయన చెప్పారు. రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చోట పోలింగ్ కేంద్రాల మార్పు చేపట్టాలని సూచించారు. ఓటరు కార్డు ఆధార్ కార్డు అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. జిల్లా కేంద్రంలో సెంట్రల్ డేటా సిస్టం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు విశ్వేశ్వరరావు, అజయ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.:

ఈనెల 7న విజయవాడలో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు: ఈనెల 7న కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు విజయవాడలో ఎంబీకె భవన్‌లో జరుగు కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో పత్రికా విలేకర్ల సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా ఏక పక్షంగా కార్మిక చట్టాలను రద్దు చేసి ముందుకు పోతుందని దీన్ని కార్మిక వర్గం అడ్డు కోవాలని కార్మికవర్గాన్ని కోరారు. సుప్రీంకోర్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం రూ.26వే లు అమలుకు పోరాటం కొనసాగించాలన్నారు. విశాఖ ఉక్కును ఫ్యాక్టరీని కాపాడుకో వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ అసంఘటిత కార్మికులైన ఆశ, అంగన్వాడీ, ఉపాధి, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కీం కార్మికు లందరికీ కనీస వేతనం అమలు సాధించుకోవాలన్నారు. ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు యస్ డి సర్దార్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగం ఉండాల ంటే మోడీ గద్దెదిగాలని దేశ్ కీ బచావో మోడీ హటావో నినాదంతో ముందుకు రావాలని పిలుపిచ్చారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు భవిష్యత్తు క్కార్యక్రమం రూపొం దించుకునేందుకు జరుగు సదస్సులో కార్మికులు పెద్ద సంఖ్య పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీ యూసీ సీనియర్ నాయకులు పీవీఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కొత్తకోట వెంకటేశ్వర్లు

సాగు సాయం రూ.10వేలు ఇవ్వాలి

-ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి

పంచాయితీ కార్యదర్శులకు వినతి పత్రం అందిస్తున్న హనుమారెడ్డి తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు: తెలంగాణా తరహో ప్రతి ఏకరాకు సాగుసాయం రూ.10వేలు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలు మండలంలోని త్రోవ గుంట, చేకూరపాడు గ్రామ లలో మంగళవారం సచివా లయం కార్యదర్శు లకు ఈ మేర వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా తరహాలో రెండు ఎకరాలు ఉన్న రైతుకు పెట్టుబడి సాయం రూ.20వేలు, ఆపై ఎక్కువ పొలం ఉన్నవారికి రూ.10వేలు వంతున సాయం చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫారస్సుల మేరకు ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పెరిగిన వ్యవసాయ పెట్టుబడులకు అను గుణంగా విత్తనాలు, పురుగుమందులకు, ఎరువులను 90శాతం సబ్సిడీపై అందించాలన్నారు. అలాగే ఈనెల 10వ తేదీన ఒంగోలు మండల కార్యా లయం ఎదుట నిర్వహించే ధర్నాలో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎం రాఘవరావు, పున్నయ్య, గౌస్, పోకూరి వెంకటేశ్వర్లు, ఇంటూరి శ్రీను, కె వెంకయ్య, కె రమారావు, కె బాలయ్య, వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ పరిధిలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీ పరిధి లో పెండింగ్ త్వరిత గతినపూర్తి చేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ అన్నారు. నగర పంచాయతీ కార్యాల యంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఆర్థిక సంఘం మిగులు నిధులు 50 లక్షల రూపాయలను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ వై మహేశ్వరరావు కౌన్సిలర్లు, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ పనితీరు అభినందనీయం

- వెంచర్లలో రాళ్ల తొలగించిన రెవిన్యూ సిబ్బంది
- ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలి
- జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల కేంద్రమైన వెలి గండ్లలో ఎమ్మార్వో పోలీస్ స్టేషన్ ఎంపీడీవో తదితర కార్యాలయాలకు వెళ్లేటు వంటి రోడ్డులో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 349/2లో1.98య. సెంట్లు, 349/1బిలో 0.07, 349/1 నందు 0.01 ప్రభుత్వ భూమి ఆక్రమించి వెంచర్లు వేసేందుకు రియల్ వ్యాపారులు కొంత మంది నాయకులు కలిసి ఆక్రమించారు. వెలిగండ్ల జెడ్పీటీసీ జిల్లా జెడ్పీటీసీ సంఘం అధ్యక్షులు గుంటక తిరపతిరెడ్డి జిల్లాలో జరిగిన జడ్పీ సమావేశంలో చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ దృష్టికి తీసుకురావడంతో వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్ వెలిగండ్ల రెవెన్యూ సిబ్బందికి సూచనలు ఇచ్చి వెంటనే రాళ్లు తొలగించి హద్దులు ఏర్పాటు చేయమ నటంతో మంగళవారం ఉదయం ఆక్రమణకు గురైన స్థలాన్ని సర్వేరు హద్దులు వేసి ప్రభుత్వ స్థలాన్ని నిర్ధారించారు. అనంతరం హెచ్చరిక బోర్డును రెవె న్యూ అధికారులు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ స్థలం ఎవరైనా ఆక్రమించినచో వారిపై తగు చర్యలు తీసుకుంటామని అందులో పొందుపరిచారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌కి, వెలిగండ్ల జెడ్పీటీసీ, జిల్లా జెడ్పీటీసీ సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డికి పలువురు అభినందనలు వర్షం కురిపించారు.

హెచ్చరిక బోర్డు

రాళ్లను తొలగిస్తున్న రెవిన్యూ సిబ్బంది

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించం - జెడ్పీటీసీ గుంటకు తరపతిరెడ్డి :-మండల కార్యాలయానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మట్టితోలి వెంచర్ల వేయడంతో పక్కనే ఉన్న ఇంద్ర కాలనీ వాసులు వర్షం వచ్చినప్పుడు గతంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి వచ్చి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని నా దృష్టికి రావడంతో వెంటనే జెడ్పీ సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు.

బైకును ఢీకొన్న లారీ ఒకరి మృతి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : బైక్ పై వెళుతున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన నాగులు ప్పలపాడు సమీపంలోని ఇంకొల్లు జంక్షన్ వద్దజరిగింది. ఒంగోలు వేణుగోపాల నగర్‌కు చెందిన వెంకటేశ్వర వర్మ (46) మంగళవారం మధ్యాహ్నాం ఇంకొల్లు నుండి ఒంగోలుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో నాగులుప్పలపాడు సమీపం లోని ఇంకొల్లు రోడ్డు జంక్షన్ వద్దకు రాగా చీరాల వైపు వెళుతున్న డీసీఎం లారీ బైక్ పై ప్రయాణిస్తున్న వెంకటేశ్వర వర్మను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ కు తరలించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉయ్యాల హరిబాబు తెలిపారు.

జాతీయస్థాయి జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌కి ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ శాప్ కోచ్ పాణ్యం వేణు నియామకం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఈ నెల 8వ తారీకు నుండి 15వ తారీకు వరకు అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 5వ జాతీయ జూనియర్ బాలుర బాక్సింగ్ టోర్న మెంట్‌కి ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణుని ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్‌గా ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కోచ్‌గా ఉత్తర్వులు జారీ చేశారు. గత ఆరు సంవత్సరాల నుండి డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీలో పనిచేస్తున్న బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు ఎంతోమంది క్రీడాకారులకు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో పథకాలు సాధించడం జరిగింది. అదే విధంగా స్పోర్ట్స్ కోటాలో ఇతని స్టూడెంట్స్ సచివాలయం ఉద్యోగాలు సాధిం చడం జరిగింది. ప్రకాశం జిల్లా నందు ఎంతోమంది క్రీడాకా రులను తయారు చేశాడు. రాబోయే కాలం లో ఇంకా ఎన్నో జాతీయ స్థాయి అంతర్జా తీయ స్థాయిలో జరిగే టోర్నమెంట్లకు శిక్షకు డిగా ప్రాతినిధ్యం వహించాలని ప్రకా శం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బొట్టు సుబ్బారావు, సెక్రటరీ ఉదయరాజు అభినం దించారు. ప్రకాశం జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టెప్ సీఈఓ బాబురావు, చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి మార్కాపురం చెందిన శ్రీ కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు కార్యదర్శులు ఉపాధ్యక్షులు తోటి శిక్షకులు స్నేహితులు అభినందించారు.

ప్రభుత్వం మెనూ కచ్చితంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ పుత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన యర్రగొండపాలెం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా గురిజేపల్లి గ్రామం లో అంగన్వాడి కేంద్రాన్ని, రేషన్ షాపును తనిఖీ చేశారు. ఆ తర్వాత బోయలపల్లిలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ ప్రభుత్వ నిబంధ నల మేరకు అంగన్వాడి కేంద్రాన్ని నడుపుతున్న కార్యకర్త ప్రభావతి, ఆయాలను సన్మానించారు. ఆ తర్వాత యర్రగొండపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని తణికి చేశారు. విద్యార్థినులతో మాట్లాడారు. సమస్యల పట్ల ఆరా తీశారు. మెను అమలు చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను స్వయంగా తిని రుచి చూశారు. వినుకొండ రోడ్ లో గల అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఎస్టీ బాలుర గురుకుల విద్యాలయాన్ని తణిఖీ చేశారు. అక్కడ పరిసరాలను పరిశీలించారు. మెను అమలు చేస్తున్న తీరును అడిగి తెలుసుకు న్నారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహా రాన్ని అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొ ంట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిందన్నారు. ఆయన వెంట తహశీల్దార్ రవీంద్రా రెడ్డి, సీడీపీఓ పద్మావతి, ఎంఈఓ పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో రాగి సాగు

విశాలాంధ్ర-తాళ్లూరు : సమగ్ర యాజమాన్య పద్ధతులతో రాగుల సాగు చేసినట్లయితే మంచి లాభాన్ని గడించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. మండలంలోని తురకపాలెం గ్రామ రైతు భరోసా కేంద్రం నందు రాగి సాగు చేసే విధానాలపై రైతులకు అవగాహన కలిగించి రాగి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి పంట తేలిక రకం నేలల్లో కూడా పండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. జులై మాసంలో కూడా రాగి విత్తనాలను నాటి పంటను సాగు చేయవచ్చని ఆయన సూచించారు. చిరుధాన్యాల సాగు పెంపుకు సంబంధించి రైతులకు అవగాహన కలిగించి, రాగి సాగు శాతాన్ని పెంచే విధంగా చేయవచ్చని ఆయన తెలిపారు. రాగులలో ముఖ్యంగా మారుతి, భారతి తదితర రకాలు మేలైన వని ఆయన సూచించారు. 85 నుండి 95 రోజులలో రాగి పంట చేతికి అందుతుందని ఆయన తెలిపారు. రాగులు సాగు చేసే రైతులు ఒక ఎకరా విస్తీర్ణంలో నాలుగు ట్రక్కుల పశువుల ఎరువులు వాడి పంటను సక్రమంగా పండించవచ్చని ఆయన తెలిపారు. రాగి పంటలో వచ్చే సాధారణ తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు .రైతులు అవగాహనతో సమగ్ర యాజమాన్య పద్ధతులతో రాగి పంట సాగు చేసి మంచి ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్ ,రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్టు విజయ్‌కుమార్‌కు ఘన నివాళి

విజయ్ కుమార్‌కు నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు

విశాలాంధ్ర-ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ జర్నలిస్ట్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం వెలుగు పత్రిక ఎడిటర్ అన్నంగి విజయ్ కుమార్ చిత్రపటానికి ఒంగోలు ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీఈజేయూ రాష్ట్ర కార్యదర్శి మేకపాటి మాలాద్రి మాట్లాడుతూ అన్నంగి విజయ్‌కుమార్ అకాల మృతి తీరని లోటుని తెలిపారు. ప్రకాష్ వెలుగు పత్రిక నడుపుతూ అందరితో స్నేహభావం కలిగి కలుపుకొనిపోయే మనస్తత్వం కలిగిన వ్యక్తి అన్నారు. విజయ్ కుమార్‌కు ఆరు సంవత్సరాల కుమా రుడు ఉన్నాడు మా అసోసి యేషన్ తరఫున అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తామని తెలి పారు. ఈరోజు వారి కుటు ంబ సభ్యులకు మా అసోసి యేషన్ తరఫున 25 వేల రూపాయలు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. పలుగురు పత్రిక ఎడిటర్స్ జర్నలిస్ట్ సోదరులు పాల్గొని విజయకుమార్‌కు శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్య క్రమంలో మేకపాటి మాలాద్రి, కళాంజలి సుబ్బా రావు, నూకతోటి శరత్ కుమార్, గద్దల శివాజీ, బొడ్డు కొండలరావు, ఎస్.కే శీను, జోగి శ్రీనివాస రావు, అంగలకుర్తి ప్రసాదు, ఒంగోలు వసంత, కోటయ్య, మక్కిన రత్నం, సురేంద్ర, జి.అజయ్, తెలగతోటి భరత్ కుమార్, బైరవనేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు: తిరుమలలో శ్రీవారిని దర్శించు కున్న టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరశింహారెడ్డి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గిద్దలూరి ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కంటే పంతమే ముఖ్యం

ఇన్‌చార్జి ఉన్నా ఎవరి పెత్తనం వారిదే
ఎటువంటి సమాచారం లేకుండా తమ వర్గంతో కార్యక్రమాలు
అధిష్టానం చెబుతున్నా ఆగని అసమ్మతి పోరు
కొండెపి నియోజకవర్గంలో విచిత్ర స్థితి

విశాలాంధ్ర-శింగరాయకొండ : కొండేపీ నియోజకవర్గ వైసీపీలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధమైన విచిత్ర పరిస్థితి నెలకొంది. అధిష్టానం ఒకరిని ఇన్‌చార్జిగా నియమించి ఆయన ద్వారా పార్టీ కార్యక్రమాలన్నీ నిర్వహించాలని పదేపదే చెబుతున్నా పార్టీలో ఉండే ముఖ్య నాయకులే అందుకు భిన్నంగా తమ ఇష్టారీతిలో కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు. ఎవరి తీరు వారిదిగా ఉంటూ వారికి నచ్చిన కార్యక్రమాలను యదేచ్ఛగా సాగిస్తున్నారు. వీటిలో చాలా వరకు కనీసం ఇన్‌చార్జికి కానీ, పార్టీ అధిష్టానానికి కానీ కనీస సమాచారం ఉండటం లేదు. దీనితో కార్యకర్తల్లో తీవ్రమైన గందరగోళ పరిస్థితి ఏర్పడుతోంది. ఈవ్యవహారంలో ఇన్‌చార్జ్‌గా ఉన్న వరికూటి అశోక్ బాబు సైతం ఏ నిర్ణయం తీసుకోలేక ఇబ్బందిపడుతున్నట్లు సమాచారం. కఠిన నిర్ణయాలు తీసుకో వాల్సిన అధిష్టానం ఏమాత్రం స్పందించకపోవడంతో ఈ అసమ్మతి పోరాటానికి అడ్డు ఆపూ లేకుండా పోతోంది.

వైసీపీ ఏర్పడిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లోనూ కొండేపీ నియోజకవర్గంలో ఓటమి పాలైన విషయం తెలిసిందే. దీనికి కారణం పార్టీలో విబేధాలే కారణమని చెప్పాల్సిన అవసరం లేదు. అయితే మరో ఆరునెలల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో కూడా పార్టీలో ఎటువంటి మార్పు లేకపోగా రోజురోజుకూ విబేధాలు, కొట్లాటలు పెరిగిపోవడం ఒక రకంగా అధిష్టానానికి సైతం తలనొప్పిగా మారింది. 2019 ఎన్నికల్లో డాక్టర్ వెంకయ్య ఓటమి పాలైన తరువాత దాదాపు మూడు సంవత్సరాలు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. పేరుకే ఇన్‌చార్జ్‌గా ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాలకు పెద్దగా ఊతమివ్వలేదు. స్థానిక నేతలకు పెత్తనం ఇచ్చేసి తన పనిలో ఆయన బిజీగా మారారు. ఈపరిస్థితి గమనించిన అధిష్టానం వెంకయ్య స్థానంలో వరికూటికి బాధ్యతలను అధి ష్టానం అప్పగించింది. అప్పటి వరకు స్తబ్దుగా ఉన్న పార్టీలో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది. గతంలో పార్టీకి దూరంగా ఉన్న వారంతా తిరిగి పార్టీకి దగ్గర అవడం ఆరంభించారు. గడపగడపకు తిరగడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న వరికూటి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ పాత వారికి బదులుగా కొత్తవారిని కమిటీల్లోకి తీసుకోవాలన్న ప్రయత్నం ప్రారంభించారు.

ఇక్కడే పాత నేతలకు ఇబ్బందిగా మారింది. పార్టీని అడ్డం పెట్టుకుని పదిరూపాయలు సంపాదించుకున్నవారికి ఇపుడు కొత్తనేతలు రంగ ప్రవేశం చేయడం కొంత ఇబ్బందిగా మారింది. తమ పెత్తనం ఎక్కడపోతుందో అని భయం మొదలయింది. అప్పటికీ కమిటీలు, బాధ్యతలు అన్నీ అధిష్టానం నిర్ణయం మేరకు పాతవారికే కట్టబెట్టినా ఇది మాత్రమేచాలదన్న అభిప్రాయం పాత వ్యక్తుల్లో నెలకొంది. అయితే పార్టీ కార్యక్రమాల్లో ఐకమత్యం చూపుతున్నా ఎవరి వర్గాన్ని వారు రెచ్చగొడుతూనే ఉన్నారు.వరికూటికి వ్యతిరే కంగా కార్యక్రమాల కోసం కొంతమందిని తయారు చేసి వారి ద్వారా ఈకార్యక్రమాలను సాగించడం ఆరంభిం చారు. ఇది గమనిస్తున్న వరికూటి వర్గం కూడా అడ్డుకోవడం

ఆరంభించడంతో గొడవలు ప్రారంభమ య్యాయి. ఈగొడవలెందుకు అని అధిష్టానం సమావేశాలు నిర్వహిస్తే కేవలం నియోజకవర్గ బాధ్యుల్ని మార్చడమే అన్నింటికి పరిష్కారం అంటూ నాయకులు సమాధానం ఇవ్వడం ఆరంభించారు. నియోజకవర్గ బాధ్యుడిగా ఉన్న వరికూటి ఈగొడవలకు కారణమంటూ ప్రచారం ప్రారంభించారు. అయితే ఇవేవీ పట్టించుకోని వరికూటి తన గడపగడపకు

కార్యక్రమాన్ని సాగిస్తూనే ఉన్నారు.

ఉన్న అసమ్మతి నేతలు చాలరన్నట్లు తాజాగా మరో వలస నేత నియోజకవర్గంలో తిరగడం ఆరంభించారు. వీరందరి అసమ్మతి ద్వారా వరికూటిని తొలగిస్తే ఆ స్థానాన్ని తాను భర్తీ చేస్తానంటూ ముందుకొచ్చారు. ఇలా ఎవరికి తోచిన విధంగా వారు పార్టీని రోడ్డుకీడ్చే ప్రయత్నంలో బిజీగా ఉన్నారు. ఒకసారి నియోజకవర్గ బాధ్యుల్ని నియమిస్తే పార్టీ వారికి అండగా నిలబడాల్సిందే. ఆయన పనికి రాడు అనుకుంటే వేరొకరిని నియమించాలన్న ఆలోచనకు రావడం సరికాదు. అధిష్టానం నిర్దేశించిన అన్ని కార్యక్రమాలు సజావుగా సాగుతున్నపుడు పనిగట్టుకుని అసమ్మతిని నిద్రలేపుతున్న నాయకుల్ని అధిష్టానం ఎందుకు వదిలేస్తోందన్నది వరికూటి అభిమానుల వాదన. వాస్తవానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగున్నా కేవలం నాయకులు పుట్టిస్తున్న విబేధాలే తలనొప్పిగా మారుతున్నాయి. ఇటువంటి స్థితిలో అధిష్టానం మేలుకోకుంటే గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు పెద్ద తేడా ఉండదు. బాధ్యుడిగా ఉన్న వరికూటికి ఆమాత్రం మద్దతుగా పార్టీ అధిష్టానం నిలబడితే అసమ్మతి ఒక్కదెబ్బకు ఆగిపోతుందన్నది ఆయన వర్గం వాదన. మరి అధిష్టానం ఎపుడు స్పందిస్తుందో చూడాల్సిందే...

ఉద్యోగాలు ఇస్తావా! గద్దె దిగుతావా!

ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కరునానిధి, గులాం హుస్సేన్

-ఉద్యోగాల భర్తీకై కలెక్టర్ కార్యాలయాల వద్ద 6న ఏఐవైఎఫ్ ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు : తాను అధికారులకు వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల పోస్టులను భర్తీ చేస్తానని చెప్పిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి నిలుపుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.కరుణానిధి, గులాం హుస్సేన్‌లు డిమాండ్ చేశారు. అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆరవ తేదీ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టి నాలుగేళ్ల కాలంలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగత పెంచుతున్న జగన్మోహన్ రెడ్డి యువతకు పెద్ద ద్రోహం చేస్తున్నారని వారు విమర్శించారు. నేను విన్నాను నేను ఉన్నాను అని చెప్పి అధికారం చేపట్టి అధికారులకు వచ్చిన తర్వాత నిరుద్యోగుల మాట వినటం లేదని వాపోయారు. పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 55 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు లేదంటే యువత గద్దె దించుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పురిని రాంబాబు, జిల్లా నాయకులు సీహెచ్ లక్ష్మారెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి - ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు క్రైం : స్వాతంత్ర సమరయోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ఎస్పి మల్లికగర్గ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్పీ కార్యాలయం నందు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో బ్రిటీష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజని అది చరిత్రలో ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పి కె.నాగేశ్వరరావు, ఎస్ డిఎస్పి బి.మరియదాసు, ఎఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు ఎ. సిబ్బంది పాల్గొన్నారు.

రాజానగర్‌లో సైడ్ కాలువలు నిర్మించండి సార్

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ పరిధిలోని 2వ వార్డుకు సైడ్ కాలువలు నిర్మించాలంటూ 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్ మంగళవారం కమిషనర్ వై రామకృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్ సమావేశంలో తీర్మాణం, టెండర్ పూర్తి అయినప్పటికీ ఇంకా పనులు చేపట్లేదని త్వరలో పనులు చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.సైడ్ కాలువలు లేకపోవటం వలన వర్షపు నీరు, మురికి నీరు రోడ్డు పైకి వస్తుండటంతో, వార్డులో ఉండే ప్రజలు,విద్యార్థులు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ ఈ సమస్య పై వెంటనే స్పందించి 2వ వార్డు రాజా నగర్ త్వరితగతిన సైడ్ కాలువలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రెండవ రోజుకు చేరిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం స్థలం కోసం చేపట్టిన రిలే దీక్షలు

బహుజన సైన్యం అధ్యక్షుడు జనుమాల నాగయ్య, సంద్ర పాటి కాలేబు దళిత సంఘాలు

విశాలాంధ్ర-మార్కాపురం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు దళిత సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి రెండవ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు ఎస్ టి నాయకుడు గరికపాటి అంకయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రెండవ రోజు దీక్షలో మాల్యాంతునిపాడు గ్రామానికి చెందిన బహుజన సైన్యం కమిటీ సభ్యులు చిన్నబాబు, నాగేంద్ర,రంగా,చిట్టిబాబు ఇజ్రాయిల్, అశోకు, ఏలియా నాగరాజు, రవి ఇజ్రాయిల్ పాల్ రాజు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సంద్రపాటి కాలేబు బహుజన సైన్యం అధ్యక్షుడు జనుమాల నాగయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రాష్ట్ర నాయకులు చింతగుంట్ల బాబు లు మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం స్థలం కోసం ఎంతో కాలం నుండి దళిత సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు,ఆమరణ నిరాహార దీక్షలు చేసినప్పటికీ పాలకులు నామమాత్రపు హామీలతో రోజులు గడిపారని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఏప్రిల్ 12 ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ స్థానిక శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి అధికారులు నేటికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణ మని అన్నారు . దీక్షా అనంతరం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సూపర్డెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రామాంజనేయులు, తిమోతి, సుబ్బయ్య, శాంత కుమార్, నాసర్, పాపయ్య కిషోర్, భహుజన సైన్యం కార్యకర్తల, దళిత సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి, కొణిజేటి, వంగవీటి సేవలు మరులేనివి

జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య, కాపు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే,స్వర్గీయ వంగవీటి రంగాల జయంతి వేడుకలు మంగళవారం ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు చేసిన వీరోచిత పోరాటాలు చారిత్రాత్మకమైనవని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం రోశయ్య చేసిన కృషి మరువేనిదనీ అన్నారు. తుదశ్వాస వరకు నీరు పేదల కోసం పరిష్కారం కోసం ఉద్యమించిన ప్రజా నాయకులు వంగవీటి రంగా అని ఆయన సేవలను ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ, పట్టణ జగనన్న సచివాలయం కన్వీనర్ల మరియు గృహ సారదుల (జేసీఎస్) ఇంచార్జ్, వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ కనక దుర్గ, వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రైతుకు పదివేలు సాగు సాయం అందించాలి - కె.వీరారెడ్డి

విశాలాంధ్ర-సింగరాయకొండ : తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు 10000 సాగు సాయం అందించాలని మంగళవారం సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయ కొండ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు రాష్ట్ర రైతు కూలి సంఘం సమితి సభ్యులు కే వీరారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండల సిపిఐ కార్యదర్శి బాలాజీరెడ్డి రైతులు శ్రీమన్నారాయణ శ్రీహరి నాగరాజు రైతులు పాల్గొన్నారు. నందనవనంలో పంచాయతీ కార్యదర్శి రైతుకు 10,000 అందించాలని కార్యదర్శికి రైతు కూలీ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్వర్ణ సుబ్బారావు, ఈదర వెంకటేశ్వర్లు సుబ్బారావు తదితరులు ఉన్నారు.

తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనం మన్యం వీరుడి అల్లూరి

ఉప రవాణా కమీషనర్ ఆర్ సుశీల

విశాలాంధ్ర-ఒంగోలు క్రైం : తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనం మన్యం వీరుడి అల్లూరి సీతారామరాజు పోరాటం అని ఉపరవాణా కమీషనర్ ఆర్.మశీల అన్నారు. మంగళవారం స్థానిక వెంగముక్కలపాలెం రోడ్డులోని ఉపరవాణా కమీషనర్ కార్యాలయం నందు అల్లూ సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమీషనర్ మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని దానికొరకే ప్రాణాలర్పించిన గోప్ప విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు రామచంద్రరావు, సురేంద్రప్రసాద్, ఎంవిఐలు, కార్యాలయం ఏఓలు శ్రీనివాస్, సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అల్లూరి సీతారామరాజు జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. మంగళవారం గిరిజన భవన్లో జరిగిన అల్లూరి సీతారామ రాజు 125వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు సరైన గుర్తింపు వస్తుందని అన్నారు. చదువుకునే రోజుల్లో బ్రిటీష్ వారు తీసుకువచ్చిన చట్టాలు, పోడు భూములలో వ్యవసాయం చేయడానికి వీలు లేదనే చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనుల తరపున ఆయన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. గిరిజనులు, ఆదివాసీల హక్కుల కోసం నిత్యం పోరాటం చేశారని కలెక్టర్ చెప్పారు. బ్రిటీష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడని కలెక్టర్ కొనియాడారు. అల్లూరి సీతారామరాజు చరిత్రను పిల్లలకు తల్లిదండ్రులు చెప్పి భవిష్యత్తులో నాయకులుగా ఎదిగేలా తోడ్పడాలన్నారు. భారత జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా ఒక జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరు పెట్టడం శుభపరిణామమని కలెక్టర్ వ్యాఖ్యానించారు. ఆయన పుట్టి పెరిగిన ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేసి మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రారంభించారని కలెక్టర్ గుర్తు చేశారు. గడిచిన సంవత్సర కాలంలో 130 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు ఆయన చెప్పారు. గిరిజనులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అన్నాను సన్మానించిన సబ్ ఇన్స్పెక్టర్ మహేష్

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్‌గా పదవి చేపట్టిన మహేష్ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబును మంగళవారం మార్కాపురం లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు.ఇటీవల జరిగిన బదిలీల్లో రాచర్ల మండలంలో పనిచేస్తూ గిద్దలూరు ఎస్సైగా నూతనముగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా పలు సలహాలు, సూచనలు అందించారు.

సూర్య యజ్ఞంతో విద్యార్థిని విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి క్రమశిక్షణ పెరుగుతుంది

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం జిల్లా ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్య యజ్ఞం ప్రారంభమైందని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలియజేశారు. ప్రణవ సంకల్పయోగ సమితి వ్యవస్థాపకులు మరియు ఇండియన్ యోగ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పతంజలి శ్రీనివాస్ వారి సిబ్బందితో ఈ కార్యక్రమం ముందుకు వెళుతుందని ఈ సూర్య నమస్కారాలు ఆసనాలు ప్రాణాయామము వల్ల పిల్లల క్రమశిక్షణ జ్ఞాపకశక్తి మెరుగవుతుందని కలెక్టర్ తెలియజేశారు. అదేవిధంగా సూర్య యజ్ఞం గురించి పతంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి సూర్య నమస్కారాలు జీవితంలో ఉపయోగించుకునే విధంగా అలాగనే జ్ఞాపకశక్తి పెరగటానికి ప్రాణాయామాలు ఎదుగుదలకి నాలుగు ఆసనాలు ముందుగా ప్రాథమికంగా అందిస్తామని తదుపరి అడ్వాన్స్ యోగ ట్రైనింగ్ ఉంటుందని తద్వారా గ్రామ, జిల్లా రాష్ట్రస్థాయి యోగ పోటీలకు వాళ్లు సిద్ధమవుతారని తెలియజేశారు. అలాగే భావి భారత పౌరులైన ఈ విద్యార్థులు ఉన్నతులుగా ఉత్తములుగా సమాజంలోకి రావడానికి యోగా సాధన దోహదపడుతుందని, మత్తు పదార్థాలు నిషా వైపు విద్యార్థిని విద్యార్థులు వెళ్లకుండా ఖచ్చితంగా యోగ సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రమేష్ పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు వేషధారణలో చిన్నారులు

విశాలాంధ్ర-కొమరోలు : అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను కొమరోలులోని ఎస్బిఎస్ ఆర్ఎం పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. చిన్నారులచే అల్లూరి సీతారామరాజు వేషధారణ వేపించి అల్లూరి సీతారామరాజు డైలాగ్‌లను చెప్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి అల్లూరి సీతారామరాజు జీవిత విశేషాలు గురించి పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి రోజు గురుపూజోత్సవం

విశాలాంధ్ర-తాళ్లూరు : గురు పౌర్ణమి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం గురువులకు గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని శివరామపురం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక జనరల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ 2 ఎల్ సుధాకర్ రావును మొదట శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పే గురువులకు సైతం శాలువా కప్పి ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల కేంద్రమైన నాగులుప్పలపాడు ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు అదే కాలనీకి చెందిన మాచవరపు కిరణ్ కంప్యూటర్‌ను మంగళవారం అందజేశారు. కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు కంప్యూటర్ అందజేసినట్లు దాత కిరణ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని ప్రధానోపాధ్యాయురాలు మంజుల అన్నారు కార్యక్రమంలో గుంపుల సుబ్బారావు కోటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు నివాళి

విశాలాంధ్ర-మార్కాపురం : కాపు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ వంగవీటి రంగా 76వ జయంతి వేడుకలు కాపు సంఘం ఆధ్వర్యలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా వంగవీటి రంగా చిత్ర పటానికి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జీ ఇమ్మడి కాశీనాథ్, నియోజక వర్గ బిజెపి ఇంచార్జి పివీ కృష్ణారావు, నాయకులు రఘుపతి శివ, ఇ వెంకటేశ్వర్లు (ఇవిఎల్). తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈనెల 9న 'ఒయాసిస్ ఫెర్టిలిటీ' ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక అంజయ్య రోడ్ లోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ నందు ఈనెల 9వ తేదీన ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సంతానలేమి స్పెషలిస్టు డాక్టర్ దీపిక బొప్పన తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఉచిత కన్సల్టేషన్, ఉచిత స్కాన్, ఉచిత ఐయుఐ చేయబడుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ఒంగోలు, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 78421 73132 సెల్ నెంబర్‌కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

బీద రవిచంద్ర యాదవ్‌ను పరామర్శ

విశాలాంధ్ర-ఒంగోలు: యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాకు ప్రవేశించిన రోజు కాలికి గాయం కావడంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బీద రవి చంద్ర యాదవ్ ని మంగళవారం నెల్లూరు నగరంలోని వారి నివాసం నందు ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నేతలతో కలిసి పరామర్శించిన ఒంగోలు మాజీ శాసనసభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ బాలవీరాంజనేయ స్వామి, కనిగిరి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరశింహారెడ్డి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, దామచర్ల సత్య, గిద్దలూరి ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.

పురందేశ్వరి నియామకం పై హర్షం

విశాలాంధ్ర-దర్శి : భార తీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసి ఎన్టీఆర్ తనయ దగ్గుపాటి పురంద రేశ్వరి నియమతులైన సంద ర్భంగా దర్శి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ తర పున అధ్యక్షులు నడ్డా కృతజ్ఞతలు తెలియ చేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ మాడపాకుల శ్రీనివాసులు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు, దర్శి రూరల్ మండల అధ్యక్షులు కాకర్ల నాగ సాయి, వెలుగొండయ్య తదితరులు ఉన్నారు.

పెద్దదోర్నాలలో 108 వాహనం ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రం నందు, వైద్యశాల సూపరింటెండ్ డాక్టర్ భాస్కర్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం దోర్నాల ప్రజా ప్రతినిధులు, అంబులెన్సును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దోర్నాల మండలానికి కొత్తగా మంజూరైనటువంటి 108 వాహనాన్ని పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ ఎల్లేష్, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి పలువురు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ వైద్యులు డాక్టర్ లక్ష్మీకళ్యాణి, డాక్టర్ బాల ఈశ్వరయ్య, డాక్టర్ మెర్సి ప్రియాంక, హెడ్ నర్స్ ఎలిజిబెత్ రాణి, ఆరోగ్య మిత్రలు దర్శనం రాంబాబు, సంగటి మణికుమార్ మరియు లక్ష్మీరెడ్డి, ఎస్టి సెల్ నాయకులు లాలూ నాయక్, వైద్యశాల సిబ్బంది,108 సిబ్బంది పాల్గొన్నారు.